ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 34 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదివారం 01 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

## కాకినాడ జిల్లా బాణాసంచా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి


- వేట్లపాలెం బాణాసంచా పేలుడు ఘటనపై జగన్ స్పందన
- ప్రమాదంలో పలువురు మృతి చెందడంపై ఆవేదన
- మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచన
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్

కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన విచారాన్ని తెలియజేశారు.



### కాకినాడ పేలుడు ఘటన మృతుల కుటుంబాలకు

# రూ.20 లక్షల పరిహారం





- బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం
- పేలుడు ఘటన బాధాకరం.. చాలా దురదృష్టకరం
- ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది చనిపోయారు
- క్షతగాత్రుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉంది
- బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేస్తున్నాం
- విచారణ పూర్తయ్యాక బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చూస్తాం
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యచికిత్స అందిస్తాం
- బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం
- వేట్లపాలెం ప్రమాద స్థలంలో సీఎం చంద్రబాబు

## కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- కాకినాడ ఘటన దురదృష్టకరమన్న ప్రధాని మోదీ
- బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని వెల్లడి
- గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం ప్రకటన
- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి





# ఘోర ప్రమాదం

- కాకినాడ జిల్లాలో భారీ పేలుడు
- 21కి చేరిన మృతుల సంఖ్య
- బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు
- పేలుడు ధాటికి పంటపొలాల్లోకి ఎగిరిపడిన మృతదేహాలు
- బాణసంచా పరిశ్రమలో ఇంకా కొనసాగుతున్న పేలుళ్లు
- మరో 9 మంది పరిస్థితి విషమం
- ఘటనా స్థలం వద్ద బీతావహంగా పరిస్థితి
- ఘటనా స్థలం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

కాకినాడ జిల్లా బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడుకు 21 మంది ఆహుతయ్యారు. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో నేడు (శనివారం) మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. వేట్లపాలెం, జి.మేడపాడు మధ్య పంట పొలాల్లో బాణసంచా తయారు చేస్తున్నారు. అడపా నాని అనే వ్యక్తి పొలాల్లో చదును చేసి బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వరిపొలాల మధ్య ఎవరూ రాలేని ప్రాంతంలో ఈ బాణసంచా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇక్కడ రోజూ 25 నుంచి 30 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువగా మహిళలే ఉన్నారు. ఇవాళ కూడా అధిక సంఖ్యలో మహిళలు బాణసంచా తయారీలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్యాహ్నం తర్వాత బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. దాదాపు గంటకుపైగా పేలుళ్లు కొనసాగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుళ్లు సంభవించినప్పుడు భూకంపం వచ్చినంతగా శబ్ధం విన్నట్లు స్థానికులు చెబుతున్నారు.




# ఏపీ ప్రాజెక్టులను అడ్డుకోండి..!

- కేఆర్ఎంబీకి తెలంగాణ ఫిర్యాదు
- కృష్ణా జలాలను ఏపీ ఇతర బేసిన్లకు తరలించడంపై తెలంగాణ అభ్యంతరం
- నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టులు చేపడుతున్నారని కేఆర్ఎంబీకి ఫిర్యాదు
- రూ.47,776 కోట్లతో పనులకు ఏపీ అనుమతులు ఇచ్చిందని ఆరోపణ
- తమ ఫిర్యాదులను బోర్డు పట్టించుకోవడం లేదన్న తెలంగాణ
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని లేఖలో వెల్లడి



## 200 ఏండ్లు నిలిచేలా పనులు చేశాం

- అభివృద్ధి పనులు నిరంతర ప్రక్రియ
- పట్టుదలతో మహాజాతరను విజయవంతం చేశాం
- మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం నిరంతర ప్రక్రియ
- పూర్తికాని 5 శాతం పనులను వెంటనే పూర్తి చేయాలి
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయానికి హెలికాప్టర్‌లో చేరుకున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అనసూయ సీతక్క
- మంత్రులకు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్
- మహా జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడానికి కృషి చేసిన అధికారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు

జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరిగిన మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరం పట్టుదలతో పనిచేశామని, మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం నిరంతర ప్రక్రియ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

## కలెక్టర్.. ఆ 30 ఎకరాల లెక్క చెప్పగలడా : ఈటల

- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతల ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం
- భూములు పంచడం చేత కాదు.. భూములు లాక్కోవడం మాత్రమే తెలుసు
- కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు
- కబ్జా చేసిన పెద్దల వద్ద ఉన్న భూములు తీయగలరా అని ప్రశ్నించిన వైనం
- శనివారం ఖమ్మంలోని భూదాన్ భూముల బాధితులను పరామర్శించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



## డైరీ ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి.





**నెల్లూరు... ఫిబ్రవరి 28/(విజ్ఞాన్ ప్రతినిధి )..** ప్రజల కు ప్రభుత్వాని కి మధ్య వారధి గా పత్రికలు పనిచేస్తాయని సమాజం లో జరిగే ప్రతి విషయాలను వార్తల రూపం ప్రజల కు తెలియజేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే కాటం రెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు... శనివారం విజ్ఞాన్ దినపత్రిక వార్షిక డైరీని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో వార్త పత్రికల పాత్ర ప్రశంసనీయం అన్నారు... విజ్ఞాన్ దిన పత్రిక బాగా అభివృద్ధి చెందిన అందరి మన్నన్న లు పొందాలని ఆకాంక్షించారు ఈ సందర్బంగా ఎడిటర్ ఉదయ్ కుమార్ రెడ్డిని అభినందించారు... ఈ కార్యక్రమం లో అనంతరాజు బాలకృష్ణశీరాజు గోసల గోపాల్రెడ్డి, గోపి, తుమ్ము మస్తాన్, సుధాకర్, అద్దంకి ప్రభాకర్, అన్వేష్, జిలాని, బాలు, ఆట మణి, లక్ష్మి రెడ్డి, మేడశివ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# ఘోర ప్రమాదం

పేలుళ్ల కారణంగా చుట్టుపక్కల గ్రామాలు భయాందోళనకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగ అలుముకుంది. స్థానికులు పేలుడు సంభవించిన ప్రాంతానికి చేరుకునే సరికి చాలామంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి.

**ఘటనా స్థలం వద్ద బీతావహంగా పరిస్థితి :** పేలుళ్ల ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పొలాల మధ్య బాణసంచా తయారీ కేంద్రం ఉండటంతో అక్కడికి ఫైర్ ఇంజిన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. వరిపొలాలు బురదమయంగా ఉండటం వల్ల వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఫలితంగా చాలా సేపటి వరకు పేలుళ్లు కొనసాగాయి. ఘటనా స్థలం వద్ద పరిస్థితి బీతావహంగా ఉంది. మంటల్లో కాలిపోయి తీవ్రంగా గాయపడ్డ బాధితులను అతికష్టం మీద స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పేలుడుతో జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ బిందుమాధవ్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు వ్యక్తులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకటలక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె.శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు.

**మృతులు వీళ్లే:** మృతుల్లో ఇప్పటి వరకు 11 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించారు. మృతులు అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గౌడతా మహేశ్, గౌడతా రాము, గౌడతా నాని ఉన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. గతంలోనూ ఇదే గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. అప్పుడు కూడా కొందరు చనిపోయారు. గతేడాది అక్టోబరు 8న మండపేట మండలం రాయవరంలోనూ పేలుడు సంభవించింది. అక్కడికక్కడే ఆరుగురు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరికొందరు చనిపోయారు. ఎన్ని ఘటనలు జరుగుతున్నా జాగ్రత్తలు పాటించడం లేదు. కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. నిపుణులైన కార్మికులను నియమించుకోవడం లేదు. ఇదే సమయంలో సరైన పర్యవేక్షణ కూడా లేకపోవడం వల్ల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి:** కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని సామాజిక మాధ్యమం ఎక్స్?లో చంద్రబాబు ట్వీట్ చేశారు. తక్షణం సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లాలని హోంమంత్రి అనితకు ఆదేశించారు. సీఎం సూచనలో హుటాహుటిన ఘటనాస్థలానికి హోంమంత్రి వంగలపూడి అనిత బయలుదేరారు. ప్రస్తుతం విజయనగరం జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంవిచారకరమన్నారు. పేలుడు ఘటనపై ఉన్నతాధికారులతోమాట్లాడినట్లు చంద్రబాబు తెలిపారు. బాధితులకుఅవసరమైన తక్షణ సాయం అందించాలని, ఘటనాస్థలంలో అధికారులు సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

**పలువురు దిగ్భ్రాంతి:** కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎంతో బాధ కలిగించిందని మంత్రుల అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మంత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ సెక్రటరీ, ఐవీజు , ఐ.వీ.ఎ.నా.లను మంత్రి సత్య కుమార్ ఆదేశించారు.

సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని ఘటనాస్థలికి వెంటనే పంపాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని మంత్రి సుభాష్ సూచించారు. మంటల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పేలుడుకు గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు స్పష్టం చేశారు.

**మరో 9 మంది పరిస్థితి విషమం :** అయితే పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని స్థానిక ఆర్‌డీవో తెలిపారు. ప్రస్తుతం బాణసంచా పరిశ్రమ యజమాని పరారీలో ఉన్నారని ఆర్‌డీవో వెల్లడించారు. అలాగే ఆస్పత్రుల్లో ఉన్న 9 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో ఉన్న మోర్తా శ్రీను, సత్యవేణి పరిస్థితి విషమంగా ఉంది. అలాగే కె.శ్రీను, చిటికెల లక్ష్మి, డి.రాజు, లోవరాజు కాకినాడలో చికిత్స పొందుతున్నారు. అడబాల వీరబాబు పరిశ్రమలో గతంలోనూ పేలుడు జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

# ఏపీ ప్రాజెక్టులను అడ్డుకోండి..!

కృష్ణా జలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య మరోసారి వివాదం రాజుకుంది. కృష్ణా బేసిన్ అవసరాలు తీర్చకుండానే ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నీటిని ఇతర బేసిన్‌లకు తరలిస్తోందని తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణం అడ్డుకోవాలని కోరుతూ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఛైర్మన్‌కు తెలంగాణ ఈఎన్‌సీ (జనరల్) రమేశ్ బాబు లేఖ రాశారు. పెన్నా బేసిన్‌కు కృష్ణా జలాలను మళ్లించేందుకు ఏపీ ప్రభుత్వం రూ.47,776.50 కోట్లతో పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం చట్టవిరుద్ధమని తెలంగాణ తన లేఖలో పేర్కొంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యం పెంపు, రాయలసీమ ఎత్తిపోతల పథకాలతో పాటు హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పెంచి అదనంగా 114.75 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం, బేసిన్‌లో కొత్త ప్రాజెక్టు చేపట్టాలంటే కేఆర్ఎంబీ, కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) అనుమతితో పాటు అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి అని తెలంగాణ గుర్తుచేసింది. బచావత్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం కూడా బేసిన్ అవసరాలు తీరాకే నీటిని మళ్లించాలని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను ఏపీ ఉల్లంఘిస్తోందని ఫిర్యాదులో వివరించింది. ఏపీ ఉల్లంఘనలపై 2021 నుంచి తాము ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా బోర్డు స్పందించడం లేదని, అదే సమయంలో తమ ప్రాజెక్టులపై ఏపీ చేసే ఫిర్యాదులపై మాత్రం తక్షణమే స్పందిస్తోందని తెలంగాణ ఆక్షేపించింది. తాము చేపడుతున్నవి ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులేనని, కొత్తవి కావని స్పష్టం చేసింది.

# కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "కాకినాడ జిల్లాలోని బాణసంచా కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడులో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు మరియు వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయాన్ని కూడా ప్రధాని ప్రకటించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు.

# 200 ఏండ్లు నిలిచేలా పనులు చేశాం

శనివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయానికి హెలికాప్టర్‌లో చేరుకున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అనసూయ సీతక్కకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేడారం దేవాలయం వద్ద పనులను మంత్రులు పరిశీలించారు. గద్దెల చుట్టూ రాతి నిర్మాణాన్ని, ఆలయ చుట్టూ ప్రాకారం, ప్రధాన ఆర్చీలు, ప్రహరీ సాండ్ స్టోన్ చిత్రాలు, చుట్టూ డ్రయినేజీ, గద్దెల చుట్టూ ఉన్న గ్రిల్స్, ఆలయ ఫ్లోరింగ్‌ను పరిశీలించారు. అనంతరం జంపన్న వాగు, హరిత, ఊరట్టం, చిలకల గుట్ట, ఆర్‌టీసీ జంక్షన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేడారంలోని హరిత హోటల్‌లో సంబంధిత శాఖల ఉన్నత జిల్లా అధికారులతో మేడారం జాతర అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు.

2026 మేడారం మహా జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడానికి కృషి చేసిన అధికారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజులు పాటు జరిగిన మహా జాతరకు 1 కోటీ 55 లక్షల మంది భక్తులు వచ్చారన్నారు. 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఆలయం పునరుద్ధరణ చేశామని, భక్తుల రద్దీ కారణంగా మిగిలిన సూక్ష్మ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. అలాగే జంపన్న వాగులో 365 రోజులు నీరు ఉండే విధంగా గోదావరి నది జలాలను వాగుకు మళ్ళించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి, రహదారులకు ఇరువైపులా ప్లాంటేషన్ చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న దేవాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జాతర విజయవంతానికి తోడ్పడిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌తోపాటు ఇతర మంత్రులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జాతర అనంతరం మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్ మహేందర్, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రేగ కళ్యాణి, ములుగు మున్సిపాలిటీ ఛైర్మెన్ చింతనిప్పుల చంద్రకళ, ఈఓ వీరస్వామి, పూజారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పేలుడు ఘటన మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం

**పేలుడు జరిగిన స్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు**

**ఘటన గురించి అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు**

**ఘటనాస్థలంలో చేపట్టిన సహాయ చర్యల గురించి వివరించిన అధికారులు**

**ఘటన గురించి సీఎంకు వివరించిన ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు**

**బాణసంచా తయారీ పరిశ్రమ గురించి ఆరా తీసిన సీఎం చంద్రబాబు**

**క్షతగాత్రుల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు**

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటన చోటు చేసుకున్న ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. పేలుడు జరిగిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. కలెక్టర్ షణ్మోహన్ ఘటన వివరాలను సీఎం చంద్రబాబుకు వివరించారు. చంద్రబాబు వెంట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు ఉన్నారు. మృతుల వివరాలు, క్షతగాత్రుల సమాచారాన్ని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఘటనాస్థలంలో చేపట్టిన సహాయక చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. క్షతగాత్రుల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో ఎప్పటి నుంచి బాణసంచా తయారు చేస్తున్నారని సీఎం చంద్రబాబు అడగ్గా, చాలా కాలం నుంచి అనుమతులు లేకుండా పరిశ్రమ నడుపుతున్నారని అధికారులు చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సహాయకచర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సీఎం సూచనలు చేశారు. అనంతరం సామర్లకోట ఆసుపత్రికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రమాదంలో మృతిచెందినవారి మృతదేహాలను శవపరీక్ష కోసం అధికారులు సామర్లకోట ఆసుపత్రికి తరలించగా మృతుల కుటుంబసభ్యులు ఆసుపత్రి వద్దే ఉన్నారు. వారందరితో మాట్లాడిన సీఎం ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే బాణసంచా పేలుడు ఘటనలో గాయపడి సామర్లకోట ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న ముగ్గురు క్షతగాత్రులను సీఎం చంద్రబాబు పరామర్శించారు. వారితో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**రూ.20 లక్షల చొప్పున పరిహారం :** తరువాత కాకినాడ జీజీహెచ్?కు బయలుదేరి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, క్షతగాత్రుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు. విచారణ పూర్తయ్యాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పేలుడు పదార్థాల వద్ద జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్వాహకులు విఫలమయ్యారన్నారు. ఈ తరహా ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధ్యులైన వ్యక్తుల ఆస్తులు కూడా జప్తు చేసి బాధిత కుటుంబాలకు సాయం చేస్తామన్నారు. కొందరు వ్యక్తులు పదేళ్లుగా ఇక్కడ పని చేస్తున్నారని చెప్పారు. అనుమతి లేకుండా బాణసంచా తయారు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**బుల్లెట్ ప్రూఫ్ వాహనం లేకుండానే :** అయితే విజయనగరం జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, వేట్లపాలెం ప్రమాద ఘటన తెలిసిన వెంటనే అక్కడి నుంచి బయల్దేరి వచ్చారు. చీ+ భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనం లేకుండానే కాకినాడ జిల్లాలో పర్యటించారు. వేట్లపాలెంలోని ఘటనాస్థలానికి, సామర్లకోట ్రానజకి, కాకినాడ ++ఎకు జిల్లా కలెక్టర్ వాహనంలోనే సీఎం వెళ్లారు. బాణసంచా తయారీ కేంద్రం ఊరికి దూరంగా ఉండటంతో సాయంత్రానికి ఆ ప్రాంతమంతా చిమ్మచీకటి అలుముకోగా బ్యాటరీ లైట్ల వెలుతురులోనే సంఘటనా స్థలాన్ని సీఎం పరిశీలించారు. వ్యక్తిగత భద్రతను పక్కనపెట్టి మరీ బాధితులతో నేరుగా మాట్లాడారు. ప్రోటోకాళ్లన్నీ పక్కనపెట్టి బాధితుల గోడు విన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# కలెక్టర్.. ఆ 30 ఎకరాల లెక్క చెప్పగలడా : ఈటల

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతల ప్రభుత్వమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు పంచడం చేత కాదు.. భూములు లాక్కోవడం మాత్రమే తెలుసు అంటూ ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని చెప్పుకొచ్చారు. కబ్జా చేసిన పెద్దల వద్ద ఉన్న భూములు తీయగలరా? అని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ శనివారం ఖమ్మంలోని భూదాన్ భూములను పరిశీలించి, బాధితులను పరామర్శించారు. అనంతరం, ఈటల మీడియాతో మాట్లాడుతూ..'గత ఐదు రోజులుగా వెలుగుమట్ల ప్రాంతంలో ప్రజల కన్నీళ్లతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఈ ప్రభుత్వం పోవాలని ప్రజలు శాపనార్థాలు పెట్టారు. మొదటి నుంచి కాంగ్రెస్ ఇదే పద్ధతి కొనసాగించారు. జిల్లాలో సీపీఐ మినహా అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీవే కదా?. కీలక మంత్రి పదవులు ఇక్కడే కదా. తమకు న్యాయం జరుగుతుందని జనం సంబురపడ్డారు. కానీ, ఇలా తన ఇళ్లనే కూల్చివేస్తారని అనుకోలేదు. భూదాన్ భూమి అంటే దానం చేసిన భూమి అని తెలియదా?. వినోబా భావే అనే వ్యక్తి వేల ఎకరాలు దానం చేశారు. 147,148, 149 సర్వే నెంబర్లలో 62 ఎకరాల భూదాన్ భూమి ఉంది. ఆనాడు ఈ భూములను ఎవరు దేకలేదు. ఇపుడు ధర పెరగడంతో వాళ్ల కన్ను ఇటు పడింది. రేవంత్ రెడ్డిది కూల్చివేతల ప్రభుత్వం. భూములు పంచడం చేత కాదు. భూములు లాక్కోవడం మాత్రమే తెలుసు. 2019లో చల్లా కోదండరాం అనే జడ్జి ఈ పేదలకు కరెంట్, నీళ్లు ఇవ్వండి అంటే ఆనాటి ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం ఏమీ ఇవ్వకపోగా ఉన్నది లాక్కున్నారు. ఏ కోర్టు ఆర్డర్ మీకు ఇల్లు కూల్చమని ఇచ్చింది?. వీళ్లే బలవంతంగా లాక్కున్నారు. కబ్జా చేసిన పెద్దల వద్ద ఉన్న భూములు తీయగలరా?. పెద్దల జోలికి పోయే దమ్ము మీకు ఉందా?. 62 ఎకరాల్లో 32 ఎకరాలు సరే.. మిగతా 30 ఎకరాలు ఏమయ్యాయి?. కలెక్టర్ ఆ 30 ఎకరాల లెక్కచెప్పగలడా?. పేదల కళ్లలో మట్టి కొట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. జిల్లాలో ఉన్న భూదాన్ భూముల వివరాలు మొత్తం బయటకు తీయాలి. తప్పు జరిగిందని సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి. పేదలే నీకు ఓట్లు వేసింది. పేరుకు మాత్రమే పేదల పార్టీ, చేతల పార్టీ కాదు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలి సత్వర న్యాయం చేయాలి' అని డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి ఫిబ్రవరి 28న**

ఉదయగిరి మండల కేంద్రంలోని యాదవ వీధిలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి నెల 1వ తేదీన నిర్వహించే ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఈసారి ఒకరోజు ముందుగానే నిర్వహించి, లబ్ధిదారులకు వారి పింఛన్ మొత్తాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వృద్ధాప్య, వితంతు, వికలాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం వారి జీవనోపాధికి ఎంతో తోడ్పడుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు సమయానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ, పింఛన్‌ను ఒకరోజు



ముందుగానే అందజేయడం ద్వారా తమకు ఎంతో సౌలభ్యం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా బాణాసంచా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటువంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రకటించాలని జగన్ డిమాండ్ చేశారు. పేలుడు ధాటికి గాయపడిన వారికి వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# బ్రహ్మాచారి



బ్రహ్మాచారిగా ఉన్నప్పుడు
పెళ్లంటే
కేవలం తాళికట్టడవే
అనుకున్నాను
మొదట్లో నాకు బోధ పడలేదు
కొత్తల్లో బాగానే ఉంటుంది
నిదానంగానైనా సరే
నిజం తర్వాత తెలిసింది
ఇంటి రెంటు
కరెంటు బిల్లు
నెల సరుకులు
స్కూలు ఫీజులు
ఇలా చాలా కట్టాలని
తెలిసింది
ఒక్కడ్ని పెళ్లి పేరుతో ఇద్దరమై
పిల్లలతో నలుగురుగా
మారాకే తెలిసింది నాకు
అబ్బో ... పిల్లల్ని పుట్టిస్తే
సరిపోదు
పిల్లల కోరికల్ని తీర్చాలని
వామ్మో... సంసార సాగరంలో
ఇన్ని బరువు, బాధ్యతలు ఉ
ంటాయా?

పెళ్ళానికి ప్రతి రోజూ
మూరెడు పూలుకొనిస్తే
సరిపోదు
నెల సరి ఆదాయాన్ని
పెంచాలి
లేదంటే ఒకప్పటి
మావిడాకులు
ఇప్పుడు మారుతాయి
విడాకులు

**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# ఒక్క రోజు ముందే పింఛన్లు పంపిణి...

**- 43,వ డివిజన్ లో పింఛన్లపంపిణి లో పాల్గొన్న తెలుగు మహిళా అధికార ప్రతినిధి కొలగట్ల శ్రీదేవి**
**- దేశ చరిత్రలో సువర్ణ అధ్యయనంపింఛన్లపంపిణీ**
**- శ్రీదేవి తెలుగు మహిళా అధికార ప్రతినిధి**

**నెల్లూరు సిటీ ఫిబ్రవరి. 28/( విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )**



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ లో వృద్ధులు వితంతువు లు వికలాంగులకు పింఛన్ల పంపిణి కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణల నేత్రుత్వంలో ప్రభుత్వం ఒక్క రోజు ముందే పింఛన్లు పంపిణి చేస్తున్నట్లు ఇది ఏ రాష్ట్ర ములో లేదని పేర్కొన్నారు తెలుగుమహిళా విభాగం పార్లమెంట్ అధికార ప్రతినిధి కొలగట్ల శ్రీదేవి శనివారం 43,వ డివిజన్ 71,వ బూత్ లో ఆమె పింఛన్లపంపిణి లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడు తూపేదలు వృద్ధులు ఎవరు ఇబ్బంది పడకుండ మార్చ్ ఒకటవ తేదీ ఆదివారం రావడం తో ఒక్క రోజు ముందుగా నే పంపిణి చేస్తున్నట్లు తెలిపారు.. అభివృద్ధి సంక్షేమం రెండు ముఖ్యంఅన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్రమంత్రి నారాయణ లు కృషి చేస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమం లో సచివాలయం కార్యదర్శి శ్రీలత, డివిజన్ అధ్యక్షులు షేక్, జమీర్, యూనిట్ ఇంచార్జ్ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు,,

# ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను డి ఎం హెచ్ ఓ కు వివరించిన బిజెపి నేతలు..



**నెల్లూరు సిటీ. ఫిబ్రవరి. 28/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )......**

కేంద్ర ప్రభుత్వనిధులతో నిర్వహించబడుతున్న శెట్టిగుంట రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని బిజెపి నేతలుశనివారం పరిశీలించారు. సిపిపి టెస్టింగ్ మిషన్ పనిచేయడం లేదని. రోగులకు సరిపడా బిపి షుగర్ టాబ్లెట్ తక్కువగా ఉన్నాయనిఈ సందర్భంగా డీఎంహెచ్ఓ దృష్టికి బిజెపి జిల్లా కార్యదర్శి పైడిమాని సృజన తీసుకువెళ్లారు. గర్భవతులను పరీక్షించేందుకు మెరుగైన వసతులు కల్పించాలని ఆమే విజ్ఞప్తి చేశారు . రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పరికరాలను అందుబాటులోకి తేవాలని బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పైడిమనే ఆదినారాయణ. నరాల సుబ్బారెడ్డి. మిడతలు రమేష్ పాల్గొన్నారు..

# బుచ్చి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం

**-పలు అంశాలకు ఆమోదం**



**బుచ్చి.. ఫిబ్రవరి. 28/(విజ్ఞాన్ విలేకరి )...**

బుచ్చి రెడ్డి పాలెం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ ఈ సాధారణ సమావేశంలో మొత్తం 17 అజెండాలను ప్రవేశపెట్టగా, కౌన్సిలర్స్ అందరూ కూడా ఈ 17 అజెండాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్మన్ తెలియజేశారు... అజెండాలను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిలర్స్ కి చైర్ పర్సన్ ధన్యవాదాలు తెలియజేశారు.... మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. బాలకృష్ణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.....

## పేదల సంక్షేమమే లక్ష్యంగా 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్' ముందస్తు పంపిణీ మరియు ఎన్టీఆర్ తాగునీటి సుజల పథకం ప్రారంబించిన మంత్రి నారాయణ



**నెల్లూరు సిటీ.. ఫిబ్రవరి. 28/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )..**

పేదల సేవలో భాగంగా ఈరోజు నెల్లూరు 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీ నందు ముందస్తుగా "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ " కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రతో కలిసి లబ్ధిదారులకు శనివారం పెన్షన్లు అందజేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడకుండా ఇంటి వద్దకే ముందస్తుగా పెన్షన్ అందించడం ఈ ప్రభుత్వం ప్రజలపై చూపుతున్న బాధ్యతకు నిదర్శనమన్నారు. మంత్రి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నెల్లూరు , మేయర్ దేవరకొండ సుజాత అశోక్ డిప్యూటీ మేయర్ రుప్ కుమార్ యాదవ్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# విజేత స్కూల్లో సైన్స్ డే వేడుకలు

**విజ్ఞాన పత్రిక రిపోర్టర్ పొదలకూరు**



పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేత స్కూల్ కరస్పాండెంట్ గంగవరపు కామాక్షి గారు విద్యార్థులతో మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటారని రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన చంద్రశేఖర వెంకటరామన్ తన పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు, ఫిబ్రవరి 28 దీంతో ఆ రోజునే "నేషనల్ సైన్స్ డే" గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించిందని, భారత గడ్డ పైనే జరుపుకుని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్స్ లో దేశభక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి "సర్ సి. వి.రామన్" అని ఆమె తెలిపారు. తరువాత విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్ట్ మోడల్స్ ను చూసి వాటి గురించి ప్రశ్నలు అడిగి వివరంగా తెలుసుకుని విద్యార్థినీ,విద్యార్థులు తయారుచేసినటువంటి సైన్స్ మోడల్స్ లను చూసి ఆకర్షణంగా ఉన్నాయని తెలిపి సర్టిఫికేట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ దినపత్రిక డైరీ ఆవిష్కరించిన జనసేన కావలి ఇంచార్జ్ అళహరి సుధాకర్




**కావలి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ( సివిఆర్)**

ప్రజా సమస్యలపై పోరాట చేస్తున్న విజ్ఞాన్ పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని జనసేన కావలి నియోజవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్ పేర్కొన్నారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన డైరీ ఆవిష్కరణలో సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవర్తి ఉండే మీడియా విజ్ఞాన్ దినపత్రిక ఆయన అన్నారు.సందర్భంగా డైరీ ఓపెనింగ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గోవిందు , జర్నలిస్ట్ సాయి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు పట్టణంలో నేడు టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు..



టైలర్స్ డే సందర్భంగా పట్టణంలోని అన్ని టైలర్స్ ఘనంగా ర్యాలీ నిర్వహించారు.. వారి షాప్లు మూసివేసి ఒకరినొకరు టైలర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా ర్యాలీలో పాల్గొని టైలర్స్ ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.. టైలర్స్ డే సందర్భంగా బ్యానర్ చేతబట్టి పట్టణంలోని సత్రం సెంటర్ నుండి మునిసిపల్ బస్టాండ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.. ర్యాలీలో స్కూటర్ ర్యాలీ కూడా నిర్వహించారు. బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలనేసి అంబేద్కర్ కు నివాళులు సమర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ టైలర్స్ డే సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ప్రస్తుతం ట్రైలర్ గుర్తు కష్టతరంగా మారిందని కుటుంబ పోషణకు కూడా ఇబ్బందులు పడే పరిస్థితికి వచ్చిందని ప్రజల సహకారంతోనే తాము ఇన్నేళ్లు కొనసాగుతూ వచ్చామని ప్రభుత్వం టైలర్స్ ను ఆదుకోవాలని కొన్నేళ్లుగా సమస్యగా ఉన్న తమ టైలర్స్ కాలనీలో సమస్యను తీర్చలని కోరారు.. ఈ ర్యాలీలో ఆత్మకూరు ఎస్సై జిలాని పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ సంఘీభావం తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ప్రాంతా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవుప్, వోల్గా టైలర్ మహబూబ్ బాషా, మార్బ్ ఖాజామొహిద్దిన్ , యస్దాన్, అక్బర్ బాషా, గోపాల్ , మున్నా, ఇంతియాజ్, రఫీ తదితరులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సైన్స్ డే దినోత్సవం ఘనంగా జరిపిన సెయింట్ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కారంపూడి



**విజ్ఞాన్ దినపత్రిక మణికుమార్, కారంపూడి (మార్చి:1)**

మండల కేంద్రమైన కారంపూడి లో స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ జాతీయ సైన్స్ డే దినోత్సవం జరిగినది ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా మండల విద్యా శాఖ అధికారి రవికుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సార్ చంద్రశేఖర్ వెంకట రామన్ చేసిన శాస్త్రీయ ఆవిష్కరణకు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ డే నిర్వహిస్తారు అని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమం విద్యార్థులు సైన్స్ డే సంబంధించిన ప్రాజెక్టులను సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కస్పాండెంట్ రెవరెండ్ మద్రి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టును సైన్స్ ఎగ్జిబిషన్ వీక్షించి వారిలో ఉన్న ప్రతిభను గుర్తించాలని విద్యార్థులను భవిష్యత్ తరంలో చిన్న ప్రయోగమే పెద్ద విప్లవని సృష్టిస్తాయి. సైన్స్ ఊహలను వాస్తవాలతో కలుపుతుంది. సైన్స్ నేర్చుకో భవిష్యత్తును తీర్చిదిద్దుకో విద్యార్థులకు తెలియపరిచారు . స్కూల్ ప్రిన్సిపాల్ బినోమా సందర్భంగా మాట్లాడుతూ రోజువారి సైన్స్ అనేది ఉపయోగ పరిమితం కాకుండా ఎలా ఉంటుందో మొబైల్ ఫోన్, ఔషధాలు, రవణాలు లో ఇంటర్నెట్లో సైన్స్ దోహదపడుతుంది అని తెలియపరిచారు. సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు పరిశోధన కేంద్ర ప్రదర్శనలు అంతరిక్ష యాత్రలు, ప్రదర్శించిన క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**-లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన పంగులూరి. అంజయ్య**



**విజ్ఞాన్ దినపత్రిక మణికుమార్,కారంపూడి (మార్చి: 1 )**

కారంపూడి పట్టణంలో శుద్ధ గుంతల కాలనీ లో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో శనివారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య పాల్గొన్నారు. పంగులూరి. అంజయ్య మాట్లాడుతూ ప్రతి అర్హుడికి ఆలస్యం లేకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం పటిష్టంగా అమలు అయ్యేలా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు, తుపాకుల రతయ్య పాలుగోన్నారు.

# ఘనంగా జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు ఉత్సవాలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**

**విజ్ఞాన్,దినపత్రిక మణికుమార్, కారంపూడి (మార్చి :1)**



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శుక్రవారం శ్రీ సత్య సాయిబాబా కళ్యాణమండపంలో మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొని జనసైనికులు ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వం నవోదు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నటువంటి నేపథ్యంలో ఈరోజు కారంపూడి రావడం జరిగిందని మాచర్ల నియోజకవర్గం లో అత్యధికంగా జనసేన పార్టీ సభ్యత్వాలు చేయాలని జనసైనికులు ప్రజలలో అవగాహన కల్పించి జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు చేపించాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బుసా రామాంజనేయులు జిల్లా కార్యదర్శి పులి హరి మండల అధ్యక్షులు మండల కార్యదర్శులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## బాణా సంచా పేలుడు పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి ప్రసన్న

**కోవూరు /కాకినాడ/విజ్ఞాన్ ).**



కాకినాడ జిల్లా వేట్లపాలెం సమీపంలోని బాణసంచా కర్మాగారంలో జరిగిన భారీ పేలుడు ఘటనపై మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ ప్రమాదంలో ప్రాణాలుకోల్పోయినకార్మికులకుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన పరిహారం ప్రకటించి అండగా నిలవాలని మరియు గాయపడిన వారికి వెంటనే మెరుగైనవైద్యంఅందించాలనిప్రభుత్వాన్ని కోరారు, ఈ ఘటన జరగడం చాలా బాధా కరమని ప్రసన్న విచారశీ వ్యక్తం చేసారు.

# ట్రంప్ కు బానిసగా మారిన మోదీ

-ట్రంప్ అందరికన్నా పెద్ద తీవ్రవాది
-ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి కోసమే కేజ్రీవాల్ పై మద్యం కేసు
-చంద్రబాబు పై ప్రజా వ్యతిరేకత ప్రారంభం అయింది
-పాత్రికేయులతో సీపీఐ జాతీయ నేత నారాయణ వెల్లడి

రాజమండ్రి, ఫిబ్రవరి28:

అమెరికా విధానాలకు, ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు వల్ల దేశంలోని వ్యవసాయ, చేనేత రంగం నాశనం అయిపోతుందని ట్రంప్ కు మోదీ బానిసగా మారారని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ విమర్శించారు చేశారు. ట్రంప్ విధానాలకు సాగిలాపడి ప్రధాని మోడీ బానిసగా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేసి వాళ్లకు కోట్లాది రూపాయలను రుణాలు మాఫీ చేస్తుందన్నారు బ్యాంకులకు తాకట్టు పెట్టిన వారిలో 26 మంది ఉండగా వారిలో 27మంది గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారిని సుమారుగా వారికి 27 లక్షల కోట్ల రూపాయల రుణాలను ఎగ్గొట్టారన్నారు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆ రుణాలను మాఫీ చేస్తుందన్నారు. ప్రపంచానిని కుదిపి వేసిన



ఎప్స్టీన్ ఫైల్స్లో మోడీ పేరు రావడంతోనే ఆయన అమెరికాకు సాగిల పడి దేశ పరువు తీసారన్నారు. కార్పొరేట్ల మేలు కోసం అటవీ చట్టాలను మార్పు చేసి అడవి సంపదను వారికి దోచిపెడుతున్నారన్నారు. ఆదివాసికి చెందిన రాష్ట్రపతితో అటవీ చట్టాన్ని మార్పు చేసి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టి ఆపరేషన్ కాగర్ పేరుతో నక్సల్స్ పేరు పెట్టి గిరిజనులను చంపేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు బీజేపీతోనే ఉన్నాయని వీరి పోరాటం రాష్ట్రంలో కూటమి, వైసీపీలుగా ఉన్నా ఢిల్లీలో మాత్రం కలిసి ఉంటున్నారని చెప్పారు. బిల్ గేట్స్ను తీసుకువచ్చి అమరావతిలో అరటి తోటలను చూపించిన సీఎం చంద్రబాబు కేంద్రంలో వ్యవసాయ రంగానికి మోసం చేస్తున్న మోడీని మాత్రం నిలువరించడంలో భయపడుతున్నట్లు చెప్పారు. వ్యవసాయ భూములను కారు చౌకగా కార్పోరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారని ఇలా కార్పోరేట్లకు ఊడిగం చేయడంలో మోడీ, బాబు పోటీ పడుతున్నారని నారాయణ ఎద్దేవా చేశారు. గత ఢిల్లీ ఎన్నికల్లో అమాద్మీ పార్టీ ఓడించి బీజేపీ ను అధికారంలోకి తీసుకు రావడం కోసం మద్యం లిక్కర్ కుంభకోణం అని ఆరోపణలు చేసి కేజ్రీ వాల్, సిసోడియా, కవిత లపై కేసు పెట్టి జైలుకు పంపించారని ఇప్పుడు కోర్ట్ లో సాక్ష్యాలు లేక కేసు కొట్టివేశారని నారాయణ అన్నారు మోదీ పెడరల్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు అమిత్ షా నక్షలిజం పోతుందని కలలు కంటున్నారని నక్సలైట్లు చనిపోచ్చు కానీ సిద్ధాంతం కు మరణశీ లేదని ప్రజల మధ్య అంతరాలు ఉన్నంత కాలం కమ్యూనిజం కు చావు లేదని ఆయన గుర్తు చేశారు రాష్ట్రంలో ఉన్న సమస్యలపై పోరాటం చేసి సీపీఐని బలోపేతం చేస్తామని నారాయణ చెప్పారు. పాత్రికేయుల సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరావు, సహాయ కార్యదర్శి కె రాంబాబు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సత్తిబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా డాక్టర్ ప్రణీత్...



ఆత్మకూర్ పట్టణం 16వ వార్డుకు చెందిన అతి నిరుపేద కుటుంబానికి డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం అందించారు. ఇటీవల హార్ట్ స్ట్రోక్ కారణంగా మృతి చెందిన కట్టింగ్ షాప్ కార్మికుడు వాసిలి సీనయ్య కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. భార్య వాసిలి అజీజాతో పాటు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. చివరిగా జన్మించిన చిన్న పాప అవిటి మరియు మూగ కావడంతో, తల్లి ఇంటి దగ్గరే ఉండాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. ఈ కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను టైలర్ రహీం ద్వారా తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ లిడాక్టర్ ప్రణీత్ మానవీయ స్పందనతో వెంటనే స్పందించారు. ఇదివరకు ట్రస్ట్ ద్వారా మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయగా, ఇప్పుడు మరో మూడు నెలలకు సరిపడా సరుకులను అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. మొత్తం ఆరు నెలలకు సరిపడా సహాయం అందించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోడేటి అశోక్, షావుద్దీన్ పాల్గొన్నారు

## దగదర్తిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ..



దగదర్తి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ )

ఆదివారం (01-03-2026) సెలవు దినం కావడంతో ఏ ఒక్క పేదవాడు కూడా ఆర్థిక ఇబ్బంది పడకూడదనే మానవీయ ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే అనగా నేడు శనివారం) దగదర్తి గ్రామంలోని అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లను అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందని దగదర్తి మండల టిడిపి ఇన్చార్జి మాలేపాటి రవీంద్ర నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ధ్వజారోహణం, శేష వాహనం గ్రామోత్సవం కన్నుల పండగ..





బోగోలు : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్

నెల్లూరు జిల్లా, బోగోలు మండలం కొండ బిట్రగుంటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి నిర్వహించిన ధ్వజారోహణం, కోడి ముద్దలు,శేష వాహనం, గ్రామోత్సవం కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక లోకంలో ముంచెత్తాయి.వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి వేద మంత్రోచ్చారణల నడుమ ధ్వజారోహణం ఘనంగా జరిగింది. అనంతరం కోడి ముద్దల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా పుట్టం రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, పొట్టం రెడ్డి ప్రసాద్ రెడ్డి వ్యవహరించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.తదుపరి శేష వాహనంపై స్వామివారు అలంకార శోభతో గ్రామోత్సవంగా విహరించారు. శేష వాహనం మీద స్వామివారి విహారం కన్నుల పండగగా నిలిచింది.గ్రామ వీధులన్నీ విద్యుత్ దీపాలతో వెలుగొందగా, "గోవిందా... గోవిందా..." నామస్మరణలతో పరిసరాలు మారుమోగాయి.శేష వాహనం గ్రామోత్సవానికి ఉభయకర్తలుగా దేవరకొండ శ్రీనివాసులు, బండ్రెడ్డి సందీప్ కుమార్, పుట్టంరెడ్డి కృష్ణారెడ్డి, పుట్టం రామచంద్రారెడ్డి, పుట్టం ప్రదీప్ రెడ్డి, పుట్టం అశోక్ రెడ్డి, పుట్టం అజయ్ రెడ్డి, పుట్టం విష్ణు శంకర్ రెడ్డి వ్యవహరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాల వేళ కొండ బిట్రగుంట ఆధ్యాత్మిక కాంతులతో ప్రకాశిస్తూ భక్తి సముద్రంగా మారింది.

## ప్రభుత్వ బి.సి వసతిగృహముల లోని10వ తరగతి,విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రీ వితరణ శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్.....



కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్

అధ్యక్షులు,శ్రీమతి ౹ా. మాధవి ఆధ్వర్యంలో మనసున్న దాతల సహకారంతోకావలి డివిజన్ సహాయ బిసి సంక్షేమాధికారిశ్రీమతి ఎ.అరుణమ్మ అధ్యక్షతన ప్రభుత్వబిసి బాలికల హాస్టల్ లోని 55మంది, బిసి బాలుర హాస్టల్ లోని 25మందికి, త్వరలోజరుగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సంధర్భముగ, హర్ష ధ్వనులమధ్యన పరీక్షసామాగ్రీ అందచేయడంజరిగింది. గౌరవ అతిధులు గ విచ్చేసిన, విశ్రాంత లెక్చరర్ వీఎ ప్రసాద్ రావు , విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,వీ. అజిత్ బాబు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి,ా఼ఖ. బాష విద్యార్థులకు ప్రేరణ,అవగాహన కార్యక్రమంలో భాగంగ, పరీక్షలలో విద్యార్థిని, విద్యార్థులకు,తగు సూచనలు, జాగ్రత్తలు, అవలంభించాల్సిన పద్ధతులుగురించి తెలియచేస్తు, మీరందరుఇష్టపడి, కష్టపడి చదివి భావి భారత పౌరులుగా అన్నిరంగాల్లో రాణించాలని, మీ ఉజ్వల భవిష్యత్ మీచేతుల్లో ఉన్నదని,ఉత్తీర్ణత శాతంను పెంచి మీతల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమాధికారుల కుమంచి పేరు ప్రతిష్టలు,తేవాలని ధైర్యం నింపడమైనది, పై కార్యక్రమం లో వసతిగృహ దీ. చలపతి రావు, శ్రీమతి నాగేశ్వరి,హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## అనంతసాగరం తహసీల్దార్ సస్పెన్షన్



నెల్లూరు జిల్లా అనంతసాగరంలో తహసీల్దార్ జయవర్ధన్ ను సస్పెండ్ చేశారు. మండల కార్యాలయంలో ఓ మహిళా ఉద్యోగిని తీవ్ర స్థాయిలో వేధించారు. లైంగికంగా ఆ ఎ ా ం న ం లొంగదీసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. ఆమె తహసిల్దార్ వేదింపులు భరించలేక ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. అన్ని కోణాల నుంచి విచారణ చేపట్టిన ఆర్డీఓ, తాసిల్దార్ లైంగిక వేధింపులపై నిర్ధారణ చేసి కలెక్టర్ కు నివేదిక పంపారు. దీంతో కలెక్టర్ ఆర్డీఓ నివేదికపై తహసిల్దార్ ను సస్పెండ్ చేశారు..

## మేయర్ దేవరకొండ సుజాతకు మంత్రి నారాయణ ఘన సన్మానం


- మంత్రి నారాయణ ఆశీస్సులు తీసుకున్న మేయర్ సుజాత
- ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా దిశానిర్దేశం
-నెల్లూరు అభివృద్ధిలో వేగం పెంచడమే లక్ష్యం.. మంత్రి నారాయణ



నెల్లూరు నగరాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ గారు శరవేగంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే, 48వ డివిజన్లో పర్యటిస్తున్న మంత్రిని నూతన మేయర్ దేవరకొండ సుజాత మర్యాదపూర్వకంగా కలవగా, ఆమెను శాలువాతో సత్కరించి తన అభినందనలు తెలియజేశారు. ఈ భేటీ సందర్భంగా మంత్రి నారాయణ గారు నగర అభివృద్ధిపై తన స్పష్టమైన కార్యచరణను వివరించారు. ముఖ్యంగా, నెల్లూరులోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ఒక పక్కా 'మంత్లీ యాక్షన్ ప్లాన్' ను అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. ?ఈ ప్రణాళిక ప్రకారం, నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, తాగునీటి సరఫరా మెరుగుదల, మరియు రహదారుల విస్తరణ వంటి కీలక మౌలిక వసతుల పనులకు సంబంధించి ప్రతి నెల నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## గూడూరు ప్రభాకర్ రెడ్డిఇక లేరు

-నిస్వార్థ పరుడు. నిరాడంబరనేత ఆయన మృతి తీరని లోటు.



కోవూరు /ఇందుకూరు పేట మండలం. కొమరికి గ్రామానికి చెందిన గూడూరు ప్రభాకర్ రెడ్డి (కొమరిక ప్రభాకర్ రెడ్డి )శనివారం రాత్రి అకాల మృతి చెందారు, ఆయన మృతి తీరని లోటుని పలువురు పార్టీ నేతలు స్థానిక నేతలు ప్రజలు దిగ్బందిచెందారు. ఈయన ముక్కుసుటీ నేత దివంగత నేత మాజీ సీఎం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని గా ఉంటూ ఉన్న క్రమం లో వైసీపీ ప్రభుత్వంఆనాడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికిసన్నిహితంగా ఉండి మాజీ సీఎం జగన్ కు అభిమానిగా ఉంటూ శనివారం పరమ దించారు, ప్రభాకర్ రెడ్డి అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామంలో నిర్వహించడం జరుగుతుంది అని కుటుంబ సభ్యులు తెలిపారు అనగా ఆదివారము సాయంత్రం కొమరిక గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది అని కుమారుడు గూడూరు శివకుమార్ రెడ్డిఅన్నారు.

## ఐక్యంగా ఉండి బలోపేతం అవుదాము.

- ఏపీ కాపు జేఏసి వ్యవస్థపాక అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు

కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్

కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులస్తులం ఐక్యంగా ఉండి బలోపేతం అవుదామని ఏపీ కాపు జేఏసి వ్యవస్థపాక అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని లేక్ వ్యూ హోటల్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో కావలి నియోజకవర్గ నూతన కమిటీని ఆయన నియమించారు. కావలి నియోజకవర్గ కాపు జేఏసి అధ్యక్షులుగా తోట రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా పొలకం హరికృష్ణ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా పాలడుగు వెంకటేశ్వర రావు, కావలి పట్టణ అధ్యక్షులుగా మామిడాల



సాయి కుమార్, ఉపాధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసులు, కావలి రూరల్ మండల అధ్యక్షులుగా అమిరిశెట్టి శ్రీహరి, కావలి నియోజకవర్గ లీగల్ అధ్యక్షులుగా బచ్చు వెంకట మధుసూదనరావు, పట్టణ యువజన ఉపాధ్యక్షులుగా కటారి వెంకటేష్, పట్టణ యువజన అధ్యక్షులుగా నెల్లూరు సాయి సుభాష్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడుగా కత్తుల కిరణ్ నాయుడు, కావలి రూరల్ మండల యువజన అధ్యక్షుడుగా అలహరి గోపి కృష్ణ, కావలి నియోజకవర్గ కన్వీనర్ గా పసుపులేటి మహేష్ లను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని, జేఏసి కులాల్లోని ఎవ్వరికీ కష్టం వచ్చినా, వారికి అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్య, ఉద్యోగం, వైద్యం, తదితర అవసరాలలో జేఏసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు పాల్గొన్నారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.